https://vijayamdaily.com

విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / ఏప్రిల్ 29/ 2023

https://vijayamdaily.com



# తక్షణం అంటే ఎన్ని నెలలు

# ముఖ్యమంత్రి గారు..!

- రోజులు గడుస్తున్నా రైతులకు అందని నష్టపరిహారం
- కల్లాల్లో ఉన్న ప్రతిగింజను కొనాల్సిందే
- పంటనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు చెల్లించాలి
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిమాండ్
- వేంసూరు మండలంలో వరిధాన్యం పరిశీలన

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాలో 45రోజుల క్రితం పర్యటించినప్పుడు పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు తక్షణమే ఎకరాకు రూ.లక్ష చొప్పున ఇస్తానన్నారు.... కానీ నేటికీ ఆ పరిహారం అందిన పాపాన పోలేదు. అస్సలు తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు...! ఆరునెలలా... తొమ్మిది నెలలా... సంవత్సరమా...! మీరే చెప్పండి అంటూ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేసీఆర్ ను విమర్శించారు. వేంసూరు మండల పర్యటనలో భాగంగా భీమవరం, వెంకటాపురం, కల్లూరుగూడెం, చిన్నమల్లెల, కె.జి. మల్లెల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న వరిధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల పంటలు ఆగమయ్యాయని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు రైతులకు న్యాయం జరిగేదని కానీ కేసీఆర్ ప్రభుత్వంలో అది కానరావడం లేదని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర డబ్బులు ఇస్తూ రైతన్నలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రైతుల గోస, బాధ, ఆవేదన కేసీఆర్ కు అస్సలు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను తన ఇంట్లో సొమ్ము గానీ, బ్యాంకు అకౌంట్లో ఉన్న 2లో..

## బీఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు

- ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు



ఖమ్మం, ఏప్రిల్ 28(విజయం న్యూస్):

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి, మరింత అభివృద్ధికి చేయూతనివ్వాలని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు చెందిన 60 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.23,06,000 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తున్న నామ నాగేశ్వరరావును రానున్న ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేద ప్రజల మదిలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న నామ నాగేశ్వరరావు ను మంచి మెజార్టీతో 2లో..

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

2లో..

- కూసుమంచిలో దీక్ష చేసిన పంచాయతీ కార్యదర్శులు



# బీఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు



### మొదటి పేజీ తరువాయి..

గెలిపించుకుంటే మరింత అభివృద్ధికి అవకాశం కల్పించినట్లేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ సాయం అందరికీ అందేది కాదని, అసలు ఈ పథకానికి ఇంత ప్రచారం కూడా ఉండేది కాదని, తెలంగాణా సాధించుకున్నాక కేసీఆర్ సీఎం అయిన తర్వాతనే ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు సీఎంఆర్ఎఫ్ సాయం అందుతుందని అన్నారు. పార్టీలు, కుల, మతాలకతీతంగా ప్రభుత్వం సాయం అందిస్తున్నదని, సాయం పొందిన వారు కూడా దీనిని గుర్తు పెట్టుకుని, రానున్న ఎన్నికల్లో పని చేసే బీఆర్ఎస్ పార్టీకే తమ ఓటు వేసి, పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవాలన్నారు. రైతుబంధు, రైతు బీమ, ఉచిత కరెంట్, ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు ఒక వైపున, మరో వైపు అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్న బీఆర్ఎస్ కు రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, వైరా ఎంపిపి వేల్పుల పావని, పార్టీ వైరా, బోనకల్ మండలాల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, చేబ్రోలు మల్లిఖార్జునరావు, కొణిజర్ల మండల నాయకులు పోట్ల శ్రీను, దావ విజయ్ కుమార్, పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వర్లు, రైతుబంధు చింతకాని మండల నాయకులు మంకెన రమేశ్, బోనకల్ మండల నాయకులు ప్రసాద్, రెడ్డిబోయిన ఉద్దండు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, పార్టీ మధిర,వైరా నియోజకవర్గాల సోషల్ మీడియా ఇంచార్జ్ లు తాళ్ళూరి హరీష్, నరేష్ , నామ సేవా సమితి నాయకులు కృష్ణప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**(కూసుమంచి-విజయం న్యూస్)**

జూనియర్ పంచాయతీ, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరసనకు దిగారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు గడిచినా జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళు_న్న తమకు గత రెండు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్యదర్శులు అందరినీ జేపీఎస్లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్ లో భాగంగా పరిగణించి వారిని కూడా రెగ్యులర్ చేయాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. 317 జీవోతో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని పరస్పర బదిలీలు, స్వాప్ బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సమ్మె బాటకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ కి వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్, ఓపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

శ్రీ అభయ హాస్పిటల్ లో బుధవారం నాడు అరుదైన శస్త్ర చికిత్స జరిగిందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎ కరీం ఒక ప్రకటనలో తెలియజేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి గ్రామానికి చెందిన శృతిలయ(23) మహిళకి సంవత్సరం నుండి విపరీతమైన కడుపునొప్పి వస్తుంది అని వారు సూర్యాపేటలో మరియు హైదరాబాదులోని పలు హాస్పిటల్ లో చికిత్స తీసుకున్న ఉపయోగం లేకపోవడంతో వారు ఖమ్మంలోని శ్రీ అభయ హాస్పిటల్ ని సంప్రదించగా డాక్టర్ మహబూబ్ బాషా జనరల్ సర్జన్ పరీక్షించి ఆమె కడుపులో ఎడమ ఓవేరియన్ లో (లార్జ్ డర్మైడ్ సిస్ట్) 3 కేజీల కణితి ఉందని నిర్ధారించి పేషెంట్ కు తెలియజేశారు. ఆపరేషన్ కొంచెం ఇబ్బందికరంగా ఉంటుందని తెలియజేసి పేషెంట్ అంగీకారంతో లాప్రోస్కోపీ పద్ధతి ద్వారా కోత కుట్టు లేకుండా ఆ కణితి నీ రెండు గంటల పాటు శ్రమించి వైద్యులు విజయవంతంగా తొలగించారు. డాక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఆ కణితి లో జుట్టు మరియు దంతాలు ఉండటం గమనార్హం ఇలాంటివి చాలా అరుదుగా చూస్తామని చెప్పారు. ప్రస్తుతం పేషెంట్ నొప్పి నుంచి కోలుకున్నది రెండు రోజులలో డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. ఈ యొక్క ఆపరేషన్ విజయవంతం చేసిన డాక్టర్ల మహబూబ్ బాషా జనరల్ సర్జన్, మత్తు డాక్టర్ విశ్వేశ్వర్ డి ఏ, మరియు ఓటి బృందాన్ని డాక్టర్ కరీం మరియు పేషంట్ యొక్క బంధువులు అభినందించారు.





## తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు..!

### మొదటి పేజీ తరువాయి..



సొమ్ము గానీ రైతులకు ఇవ్వమని అడగటం లేదని ప్రజల సొమ్మునే వారికి నష్టపరిహారంగా ఇవ్వమని అడుగుతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే కల్లాల్లో ఉన్న ప్రతి వరి ధాన్యపు గింజను, మొక్కజొన్నను కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా పంట నష్టపోయిన వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల రైతులకు ఎకరాకు రూ. 20వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రతిపాదికన ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, నారపోగు వెంకట్, అట్లూరి సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డెక్కిన రైతన్నలు..

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**



ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని రైతన్నలకు మిల్లర్ల పనితీరు శాపంగా మారింది. మూడు నెలలు కష్టపడి పండించిన పంట కొలుగోలు చేయలేని పరిస్థితిలో సొసైటీలు మిల్లర్లు పనిచేస్తున్నాయని ఆవేదనలో పండించిన పంట కొనుగోలు చేయడం లేదని రైతన్నలు తల్లాడ ప్రధాన రహదారిలో వడ్ల బస్తాలతో ధర్నాకు దిగారు. పండిన ప్రతి వడ్ల గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పే నాయకులు వారి మాటలు ఎంతవరకు సమంజసం అని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు చెప్పే మాటలు కేవలం ప్రచారానికి మాత్రమే పనిచేస్తున్నాయని రైతన్నలను పట్టించుకోని దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యానికి మిల్లర్లు క్వింటాకు 10 కేజీలు తరుగు తీస్తున్నారని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టి వరి ధాన్యాన్ని దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో అఖిలపక్షం రాజకీయ పార్టీల నాయకులు రైతు సంఘాల నాయకులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా పంటలు నష్టపోతే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేసిన వరి ధాన్యాన్ని మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు రైతు సమస్యలు పట్టించుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు రాస్తారోకో సందర్భంగా ప్రధాన రహదారిపై రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు తల్లాడ తాసిల్దార్ గంటా శ్రీలత ఎస్ఐ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.




## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 28(విజయం న్యూస్):**

ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లోని ప్రజలందరూ తపాల సేవలను సద్వినియోగ పరుచుకోవాలని భద్రాచలం ఏ ఎస్ పి ఓ సుచేందర్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాల సూపర్ డెంట్ బి. రవికుమార్ ఆదేశాల మేరకు వెంకటాపురం మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలో శుక్రవారం నూతన తపాలా కార్యాలయం ప్రారంభించారు.ఆ శాఖ నందు గల సేవింగ్స్ బ్యాంకు ఖాతా, ఆర్ డి, సుకన్య సమృద్ధి, మహిళా సమ్మాన్ వంటి సేవలను గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. వాటి ఆవశ్యకతను వివరించారు. రాచపల్లి సర్పంచ్ సొర్లం సమ్మయ్య, మెయిర్ ఓవర్ సీర్ దుర్గాప్రసాద్, వెంకటాపురం సబ్ పోస్ట్ మాస్టర్ నారాయణ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జీవో 58, 59 గడువును పెంచాలి

**ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్**

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలోని రంగం బంజర్ గ్రామంలో తన నివాసం మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడానికి జారీ చేసిన జీవో 58 59 గడువును పెంచాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.జీవో 58 59 ప్రకారం గ్రామాల్లో చాలా మందికి తెలియదని ఈ ప్రభుత్వం అందరికీ ఈ జీవో గురించి చెప్పాలని వారు అన్నారు.ఈ జీవో గురించి ప్రజలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం ఎలానో తెలియదనివారు అన్నారు. అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ఈ 58 59. జీవో గురించి చెప్తూ ఆన్లైన్ చేపియాలని వారు కోరారు. ఈ జీవో మే 30 దాకా పొడిగించాలని ప్రభుత్వము కోరారు.

## క్రమబద్ధీకరణకై కార్యదర్శుల సమ్మె..

**ములుగు/నూగూరు వెంకటాపురం/ ఏప్రిల్ 28(విజయం న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలంటూ శుక్రవారం సమ్మె బాట పట్టారు. అందులో భాగంగానే వెంకటాపురం మండలంలోని 18 గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట దీక్షలకు పూనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడేండ్ల పాటు పనిచేసిన ప్రొబేషన్ పూర్తిచేసుకున్నప్పటికి వారిపై ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం వల్లనే సమ్మెకు దిగామన్నారు. గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలను పరిరక్షించడంతోపాటు, గ్రామాభివృద్ధిలో వారి కృషి ఉందన్నారు. నిబంధన ప్రకారం ప్రొబేషనరీ గడువు ముగియడంతో మరోసారి పొడిగించి, పెంచిన గడువు కూడా ముగిసినప్పటికి ప్రభుత్వం మౌనం వహిస్తున్నందు వల్లనే పోరుకు సన్నద్ధం



అయ్యామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని క్రమబద్ధీకరణ చేసే యోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు కొప్పుల కృష్ణారావు, గగ్గూరి ప్రవీణ్ కుమార్, అనిల్, రాజా, జనార్ధన్, హేమంత్, శ్రుతి, మౌనిక తదితరులు ఉన్నారు.

## విద్యార్థి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పోలీస్ అధికారులు

**(ఖమ్మం-విజయం న్యూస్)**



ఈనెల 16 న అమెరికాలో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఖమ్మం విద్యార్థి హేమంత్ శివరామకృష్ణ (20) అనే విద్యార్థి హఠాన్మరణం చెందారు. వైద్య విద్యను అభ్యసించేందుకు 2021లో హేమంత్ శివరామకృష్ణ అమెరికాలోని బార్బడోస్ కు వెళ్లారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న హేమంత్ తండ్రి రవికుమార్ ఖమ్మం నగరంలోని ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. రవికుమార్ ప్రస్తుతం ఖమ్మం గ్రామీణ మండలం సాయిప్రభాత్ నగర్ లో నివసిస్తున్న నివాసానికి ఈరోజు మృతదేహం చేరుకోవడంతో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీ రామోజీ రమేష్ ,ప్రసన్న కుమార్ , వలువురు సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది,హోంగార్డు ఆఫీసర్స్ సందర్శించి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పోలీసు అధికారులు పరామర్శించారు.

## ప్రతి గూడెంలో మే'డే' వేడుకలు..

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 28(విజయం న్యూస్):-**



వెంకటాపురం మండలంలోని ప్రతి గూడెంలో మే'డే' దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పర్శిక రాంబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మేడే ఉత్సవాలలో ఎర్రజెండా ఎగిరేలా ప్రతి కార్మికుడు కృషి చేయాలని, వారం రోజులపాటు సంబరాలు జరుపాలన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచేదే సిపిఎం పార్టీ అన్నారు. పార్టీ నిర్మాణ బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా నాయకులు వంక రాములు, గ్యానం వాసు, మండల నాయకులు కుమ్మరి శ్రీను, తోట నాగేశ్వరావు, గుండమల్ల ప్రసాదు, ఇర్ప శీను, గంగినబోయిన కృష్ణ, తదితరులు ఉన్నారు.

## తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ కార్యకర్త కామ్రేడ్ దాసరి సీతారాములు..( సీతయ్య)

చంద్రుగొండ ఏప్రిల్ 28(విజయం న్యూస్) :



తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ కార్యకర్త కామ్రేడ్ దాసరి సీతారాములని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.వ్యవసాయ కూలీ, తునికాకు, రైతాంగ పోరాటంలో కడవరకు పోరాడిన నిక్కార్సయిన కార్యకర్త అని సిపిఎం మండల కార్యదర్శి బొలారి రామిరెడ్డి అన్నారు. పార్థివదేహానికి పార్టీ పతకం కప్పి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, జూలూరుపాడు పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, జూలూరుపాడు పార్టీ మండల కమిటీ సభ్యుడు గడదీసి కనక రత్నం,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దిని. వేణు, పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, మిర్యాల మోహన్ రావు, రామడుగు వెంకటాచారి, రాయి రాజా, పార్టీ సభ్యులు పోట్రు.వీరభద్రం, దాసరి సీతారాములు, చల్లపల్లి రాజా, చింతల భూపాల్ ,ఉపతల గోపాల్, టిడిపి మండల అధ్యక్షులు వారాది సత్యనారాయణ, కాంగ్రెస్ ,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వాదించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

తల్లాడ పట్టణానికి చెందిన గుండ్ల వెంకటేశ్వర్లు సీతమ్మ చిన్న కుమారుడు గుండ్ల భూషి శ్రీలత దంపతుల కుమారుడు దేవాన్ష్ లోహిత్ బాబు పుట్రూ వెంట్రుకలు వేడుక కార్యక్రమం శుక్రవారం తల్లాడలో వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై బాబు ను ఆశీర్వాదించినారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,రైతు స. సమితి అధ్యక్షులు గుండ్ల నాగయ్య, ఉపసర్పంచ్ గుండ్ల. వెంకటి, వార్డు మెంబెర్ తెల్లూరి రఘు,తదితరులు పాల్గొన్నారు.



## ఈసుబ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

తల్లాడ పట్టణం లోని మండల కో.ఆపెక్షన్ సభ్యుడు ఈసుబ్ ఇటీవల కొంత అనారోగ్య సమస్య వల్ల బాధ పడుతున్నరు. విషయం తెలిసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం వారి ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితి అడిగి, తొందరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మండల నాయకులు,సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి నరేష్ రాజు, రోబో, వార్డు మెంబెర్ తెల్లూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

### తల్లాడ మండల కార్యదర్శుల సమ్మె

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టారు. సమ్మె మా హక్కు అని చెయ్యట్లేదు సమ్మె మా ఆవేదన వినండి సీఎం అని సరికొత్త నినాదంతో శుక్రవారం నుంచి సమ్మెలో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరిన రోజు నుంచి ఇప్పటివరకు కార్యదర్శుల యొక్క శ్రమను పరిగణలోకి తీసుకోవాలని తమ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు పంచాయతీ కార్యదర్శులు మూల స్తంభాలుగా నిలిచారని అనేక సందర్భాలలో ప్రభుత్వ పెద్దలు పంచాయతీ కార్యదర్శి యొక్క పనితనాన్ని గురించి ఎంత గొప్పగా వివరించారని వాటన్నిటిని పరిగణలోకి తీసుకొని తమ న్యాయమైన సమస్యలు తీర్చాలని కోరారు.

# అందత్వ నిర్మూలనే కంటి వెలుగు లక్ష్యం: ఎంపీపీ దొడ్డ

- **నేరా పరిశోధనలో సీసీ కెమెరాలు నిఘా నేత్రాలు:సీఐ సురేష్**
- **సర్పంచ్‌ను సన్మానించిన అధికారులు**

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి అధ్యక్షతన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై సర్పంచ్ సీతారామిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో వైద్యరంగంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగింది అని మారుమూల గ్రామాలలో సైతం నాణ్యమైన ఉచిత వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిపుణులు అయిన నేత్ర వైద్యుల సహకారంతో విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అదేవిధంగా గ్రామంలో ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ను వైరా సీఐ సురేష్



ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి శాంతి భద్రతలకు విఘాదం కలగకుండా ప్రతి యొక్క కార్యకలాపాన్ని సీసీ కెమెరాలలో నిక్షిప్తం చేయబడుతుందని తద్వారా ఎటువంటి ప్రజావ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా గ్రామం శాంతియుతంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకుగాను గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డిని సీఐ సురేష్ , ఎస్సై సురేష్, ఎంపీపీ సర్పంచ్ సీతారాం రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామంలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నేర పరిశోధనలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓబుల సీతరామిరెడ్డి,వైరా సీఐ సురేష్,తల్లాడ ఎస్సై పి. సురేష్,ఎంపీడీవో రవీంద్రారెడ్డి,సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నాయకులు, జి.వి.ఆర్,ఉప సర్పంచ్, గ్రామ ముఖ్య నాయకులు బాలచౌరి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,ఆశ వర్కర్,అంగన్వాడి టీచర్,గ్రామ దీపిక,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### సిపిఎం జిల్లా నేత భూక్యా వీరభద్రం

**ఏన్కూర్, ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

మేడే సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎర్రజెండా ఎగరేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాల్లో కార్మికులు కర్షకులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శుక్రవారం సిపిఎం పార్టీ మండల విస్తృత సమావేశం బానోతు బాలాజీ అధ్యక్షతన జరిగినది, సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పని దినాల తగ్గించాలన్నారు. పార్టీ గ్రామ శాఖలు కార్మిక సంఘాల నాయకత్వన అన్ని పల్లెల్లో మేడే ఉత్సవాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, గార్ల ఒడ్డు సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికల లేనిన్, కాలసాని సాయికుమార్, షేక్ జానీ, నండూరి శ్రీనివాసరావు తమ్మినేని వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణారావు, నరసింహారావు, బండ్ల చిన్న జోగయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారినీ ఆశీర్వదించిన మట్ట దయానంద్

**తల్లాడ ఏప్రిల్ 28 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో షేక్ నాగుల్ మీరా కుమార్తె కు నిర్వహించిన ఓణీల అలంకరణ వేడుకలో ఖమ్మం జిల్లా నాయకులు మట్ట దయానంద్ పాల్గొని అక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నాయకులు దొడ్డా శ్రీనివాస్ రావు,గణేషుల రవి, లక్ష్మి నారాయణ, పొట్టేటి బ్రహ్మ రెడ్డి, పొట్రూ శ్రీను, వీరారెడ్డి, మేబు, మెహబూబ్, రమణ రెడ్డి, యనుముల రాము యాదవ్, ఆళ్లకుంట నరసింహారావు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె ప్రారంభం

**ఏన్కూరు. ఏప్రిల్ 28( విజయం న్యూస్)**

నాలుగేళ్లుగా పనిచేస్తున్న తమను వెంటనే రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. మొదటి రోజు ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులుగా జీవో ను వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న ఔట్సోర్సింగ్ వారిని జేపీఎస్ లు గా ప్రమోట్ చేయాలని, మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వర్తింపజేయాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, 317 జీవోతో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. వీరికి గ్రామపంచాయతీ వర్కర్లు సంఘీభావం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భూక్య సాయి కుమార్, కార్యదర్శి పి నాగరాజు, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, గుగులోతు ప్రసాద్, గుగులోత్ శివ, హేమలత, స్వప్న, నరేష్ బాబు, బాలాజీ, రోజా, రాంబాబు, స్నేహలత, రాజేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

